
**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వమందు
రెండవ సలహాదారులు



# మంచి కొరకు వెదకుట

క్రొత్త ఇంటి కోసం వెతుకుతూ ఒక యౌవన కడవరి-దిన పరిశుద్ధుల జంట ఆ ప్రాంతము గురించి, అక్కడి పాఠశాలల గురించి చుట్టు ప్రక్కల వారితో మాట్లాడారు.

వారు మాట్లాడిన వారిలో ఒకామె తన పిల్లలు హాజరవుతున్న పాఠశాల గురించి చెప్పింది: "ఇది అత్యంత నమ్మశక్యం కాని ప్రదేశం! ప్రధానోపాధ్యాయుడ చాలా అద్భుతమైన మంచి మనిషి; ఉపాధ్యాయులు బాగా సమర్థులు, దయగల వారు, స్నేహపూర్వకంగా ఉంటారు. మా పిల్లలు ఈ అద్భుతమైన పాఠశాలకు వెళ్ళగలుగుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మీకు కూడా ఇక్కడ నచ్చుతుంది!"

మరొకామె తన పిల్లల పాఠశాల గురించి చెప్పింది: "ఇది చాలా భయంకరమైన ప్రదేశం. ప్రధానోపాధ్యాయుడు ఎల్లప్పుడు తన గురించే ఆలోచిస్తాడు; ఉపాధ్యాయులు అసమర్థులు, కఠినంగా, స్నేహం లేనివారిగా ఉంటారు.ఈ ప్రదేశం నుండి బయటికి వెళ్ళగలిగే స్థోమత నాకుంటే, నేను ఒక్క క్షణంలో దానిని చేస్తాను!"

ఆసక్తికరమైన విషయం ఏమిటనగా, ఈ ఇద్దరు స్త్రీలు అదే ప్రధానోపాధ్యాయుడి గురించి, అదే ఉపాధ్యాయులు, అదే పాఠశాల గురించి మాట్లాడుతున్నారు.

మనుష్యులు సాధారణంగా దేనికొరకు వెదకుతున్నారో దానినే కనుగొంటారని మీరెప్పుడైనా గమనించారా? బాగా పరిశీలించండి, ఎవరిలోనైనా, ఎందులోనైనా దాదాపు మీరు మంచి, చెడులు రెండిటిని కనుగొంటారు.ఆరంభము నుండి యేసు క్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము పట్ల కూడా జనులు ఇలాగే చేసారు. మంచి కొరకు వెదికేవారు దయగల, ప్రేమగల జనులను—ప్రభువును ప్రేమించి, ఆయనను సేవించాలని మరియు తమ పొరుగువారి జీవితాలను దీవించాలనే కోరిక గలవారిని కనుగొంటారు. కానీ చెడు కొరకు వెదికేవారు తప్పకుండా చెడ్డ వాటిని కనుగొంటారనేది కూడా నిజమే.

దురదృష్టవశాత్తూ, కొన్నిసార్లు ఇది సంఘము లోపలే జరుగుతుంది. విమర్శించేందుకు కారణాలను వెదికేవారి సృజనాత్మకతకు, నైపుణ్యానికి, పట్టుదలకు అంతమే లేదు. వారు పగమీద తమ పట్టు సడలించినట్లు కనపడరు. వారు వృధాగా మాట్లాడతారు, మరియు ఇతరులలో తప్పులెంచుతారు. ఇతరులను నాశనం చేసేందుకు, తక్కువ చేసేందుకు గల ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ దశాబ్దాలపాటు, వారు గాయాలకు కట్టుకడుతుంటారు. ఇది ప్రభువుకు సంతోషాన్ని కలిగించదు, "ఏలయనగా మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో, అక్కడ అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును" (యాకోబు 3:16).

అధ్యక్షులు జార్జి క్యు. కాన్నన్ (1827–1901), అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801–77) తోపాటు పన్నెండుమంది అపొస్తలుల కోరము సభ్యునిగా మరియు ప్రథమ అధ్యక్షత్వములో ఆయన సలహాదారునిగా అనేక

సంవత్సరాలు కలిసి పనిచేసినందువలన ఆయనను బాగా ఎరుగుదురు. అధ్యక్షులు యంగ్ మరణించిన తర్వాత, అధ్యక్షులు కాన్నన్ తన డైరీలో ఇలా వ్రాసారు: “నా మనస్సులో లేదా నా మాటలలో, చర్యలలో ఏనాడూ (బ్రిగమ్ యంగ్ యొక్క) ప్రవర్తన, ఆయన సలహా లేదా ఆయన బోధనల గురించి నేను విమర్శించలేదు లేక తప్పులెంచలేదు. ఇప్పుడది నాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ఎల్లప్పుడూ నాతో ఉన్న ఆలోచన ఏమనగా: సహోదరుడు బ్రిగమ్‌ను నేను విమర్శించినా, లేక తప్పులెంచినా, తీర్పుతీర్చినా, నేను ఎంతవరకు చేయగలను? ఒకవేళ నేను మొదలుపెడితే, ఎక్కడ ఆగుతాను? అటువంటి పరిస్థితిలో నన్ను నేను నమ్మటానికి సాహసించను. విమర్శించుట మరియు తప్పులెంచు ఆత్మలో మునిగియున్న ఫలితంగానే తరచుగా విశ్వాసభ్రష్టత్వము కలుగుతుందని నాకు తెలుసు. నాకంటే అధిక బలము, జ్ఞానము, అనుభవము గల ఇతరులు, ఎన్నో పనులు చేసి వాటి చెడు ఫలితాల నుండి తప్పించుకోవచ్చు, కానీ నేనలా చేయసాహసించలేను.”[1]

అధ్యక్షులు కాన్నన్ గారి శక్తివంతమైన సలహాను సంఘ సభ్యులుగా మనము గొప్ప శ్రద్ధతో ఆలోచించాలి. దేవుని వాక్యము క్రీస్తు అనుచరులను “పవిత్రమైనది, . . . సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేకుండా”ఉండమని హెచ్చరించుచున్నది. “నీతిఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును” (యాకోబు 3:17, 18).

మనకు ఎంపిక గలదు. మనము ఇతరులలో చెడు కొరకు వెదకవచ్చు. లేదా మనము సమాధానకరముగా ఉండవచ్చు మరియు మనకొరకు మనము తీవ్రంగా కోరుకొనే గ్రహింపు, సమానత్వము, మరియు క్షమాపణను ఇతరుల దాకా విస్తరించడానికి పాటుపడవచ్చు. అది మన ఎంపిక; ఎందుకనగా మనము దేనిని వెదకుతామో, దానిని తప్పకుండా కనుగొంటాము.

**వివరణ**

1. జార్జి క్యు. కాన్నన్, డైరీ, జన. 17, 1878; వర్ణక్రమము ఆధునీకరించబడినది.

---

**ఈ సందేశము నుండి బోధన**

“మీరు బోధించడానికి సిద్ధపడుతున్న ఒక సూత్రము గురించిన అవగాహన మీకు లేదని మీరు భావించవచ్చు,” వివరణ *బోధన, గొప్ప పిలుపు కాదు* ([1999], 19). “అయినప్పటికీ, మీరు ప్రార్థనాపూర్వకముగా దానిని చదివి, జీవించడానికి ప్రయత్నించి, దానిని బోధించడానికి సిద్ధపడి, అప్పుడు ఇతరులతో దానిని పంచుకొనినప్పుడు, మీ స్వంత సాక్ష్యము బలపరచబడును మరియు లోతైనదిగా చేయబడును.”

ఈ నెలలో మీరు జీవితంలో మరియు ఇతరులలో మంచి కొరకు వెదకినప్పుడు, ఈ సందేశాన్ని బోధించడానికి మరియు దీని వాస్తవికతను గూర్చి సాక్ష్యమివ్వడానికి మీరు బాగా సిద్ధపడియుంటారు.

## యువత

# నాణానికి రెండోవైపు

తారా స్ట్రింగమ్ చేత

2009 వేసవిలో, నా స్నేహితురాలి కుక్క నన్ను ముఖం మీద కరిచింది. దురదృష్టవశాత్తూ, ఆ కాటు నా పెదవిని చీల్చింది, నేను కుట్లు వేయించుకోవలసి వచ్చింది.

ఆ గాయం తర్వాత, నేను చాలా నిరాశకు లోనయ్యాను. దుర్దశ నా ఆలోచనలను మించిపోయేలా అనుమతించాను, మరియు నా జీవితమంతా నాశనమైపోయిందని భావించాను. నేను నా పెదవి గురించి ఎక్కువగా ఆలోచించి బయటికి వెళ్ళటానికి ఏమాత్రం ఇష్టపడలేదు. పియానో, వాలీబాల్, సంఘము, ఈత, పాఠశాల కోసం నా మనస్సులో ఉన్న ప్రణాళికలన్నీ నా గాయంతో చిదిమివేయబడ్డాయి.

కానీ నేను ప్రార్థన చేసినప్పుడు, యాజకత్వ దీవెనలను తీసుకున్నప్పుడు, నా తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు, లేక నా కుటుంబము మరియు స్నేహితులచేత దర్శించబడినప్పుడు, నా ఆత్మ పైకెత్తబడింది, విచారంలోను నేను సంతోషపడేదాన్ని. జనులు నా గాయం గురించి ఆలోచిస్తున్నారంటే, వారు నాపట్ల కనికరము కలిగియున్నారని త్వరగా నేను గ్రహించాను.

నా స్వభావాన్ని నిర్మించుకోవడానికి ఈ అనుభవం సహాయపడింది, మరియు ఇతరులు నా గురించి ఏమనుకుంటున్నారో అని చింతించరాదని నేను నేర్చుకున్నాను. నేను దీవించబడ్డాను కూడా ఎందుకనగా నా గురించి నేను తక్కువగా ఆలోచిస్తూ, ఇతరుల గురించి ఎక్కువగా శ్రద్ధ తీసుకోవడం ప్రారంభించాలని తెలుసుకొనేందుకు నా గాయం సహాయపడింది. ఈ సమయంలో నా ఆత్మ అధికంగా బలపరచబడింది.

దుర్దశ అనేది మన కొరకు పరలోక తండ్రి ప్రణాళికలో భాగమని నేను తెలుసుకున్నాను. చెడు కొరకు కాకుండా మంచి కొరకు మనము వెదకినట్లయితే, మనము దుర్దశను జయించగలము, మంచి వ్యక్తి కాగలము, మరియు ఆ అనుభవము మన సాక్ష్యమును బలపరిచేలా చేయగలము.

## పిల్లలు

### మీ చుట్టూ ఉన్న మంచి కొరకు వెదకుము

మంచిని చూడడం మీరు నేర్చుకున్నట్లయితే, మీ చుట్టూ ఉన్న మంచిని మీరు చూడగలరు. దీవెనలను గుర్తించడమెలాగో నేర్చుకునేందుకు ఒక విధానమేమనగా ఆ రోజు మీరు చూచిన మంచి వాటన్నింటిని ప్రతీ రాత్రి లెక్కించడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడము.

ఈ రోజు మీ జీవితంలో మీరు చూచిన కొన్ని మంచి విషయాల గురించి ఒక కుటుంబ సభ్యునికి ఈ రోజు రాత్రి చెప్పడానికి సమయము తీసుకొనుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *First Presidency Message, March 2011*. Telugu. 09763 421.

# యాజకత్వము క్రింద మరియు యాజకత్వ విధానము ప్రకారము

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

విశ్వాసము • కుటుంబము • ఉపశమనము

నా ప్రియ సహోదరీలారా, మనమెంత ధన్యులము! మనము సంఘ సభ్యులము మాత్రమే కాదు, కానీ "స్త్రీల కొరకు ప్రభువు యొక్క నిర్మాణము"[1] అయిన ఉపశమన సమాజ సభ్యులము కూడా. ఆయన కుమార్తెల పట్ల దేవుని ప్రేమకు నిదర్శనమే ఉపశమన సమాజము.

ఈ సమాజము యొక్క ఉత్సాహకరమైన ఆరంభములను జ్ఞాపకము చేసుకున్నప్పుడు మీ హృదయము ఉప్పొంగదా? "యాజకత్వము క్రింద మరియు యాజకత్వ విధానము ప్రకారము"[2] 1842, మార్చి 17న ప్రవక్త జోసఫ్ స్మిత్ సహోదరీలను ఏర్పాటు చేసారు.

*"యాజకత్వము క్రింద"* ఏర్పాటు చేయబడుట సహోదరీలకు అధికారమును, నిర్దేశమును ఇచ్చెను. ఉపశమన సమాజము "యాజకత్వము లేకుండా, దాని నుండి వచ్చు అధికారము మరియు ప్రభావము లేకుండా నిలిచియుండదని"[3] ఉపశమన సమాజము యొక్క రెండవ ప్రధాన అధ్యక్షురాలైన ఎలైజా ఆర్. స్నో బోధించారు. పన్నెండుమంది అపొస్తలుల కోరమునకు చెందిన ఎల్డర్ డాల్లిన్ హెచ్. ఓక్స్ ఇలా వివరించారు, "ఉపశమన సమాజపు అధికారులు, బోధకులు అభ్యసించవలసిన అధికారము... యేసు క్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘముతో వారికిగల సంస్థాగత సంబంధము ద్వారా మరియు ఎవరి ద్వారానైతే వారు పిలువబడ్డారో ఆ యాజకత్వ నాయకుల చేతుల క్రింద వారు వ్యక్తిగతముగా ప్రత్యేక పరచబడుట ద్వారా వారికి వచ్చు అధికారము."[4]

*"యాజకత్వ విధానము ప్రకారము"* ఏర్పాటు చేయబడుట సహోదరీలకు పరిశుద్ధ బాధ్యతలనిచ్చెను. ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు జూలీ బి. బెక్ వివరించారు: "మేము యాజకత్వ విధానములో నడిపిస్తాము—అనగా మేము బయల్పాటును వెదకుతాము, పొందుతాము మరియు దానిపై పనిచేస్తాము; సలహాసభలలో నిర్ణయాలను చేస్తాము; ఒకరి తర్వాత ఒకరిగా వ్యక్తుల కొరకు శ్రద్ధచూపడం గురించి మేము ఆలోచిస్తాము. నిబంధనలను చేయడం మరియు పాటించడం ద్వారా నిత్యజీవపు దీవెనల కొరకు మమ్మల్ని మేము సిద్ధపరచుకోవడానికి మాది యాజకత్వపు ఉద్దేశము. కావున, యాజకత్వమును వహించు మన సహోదరుల వలె, మాది కూడా రక్షణ, సేవ మరియు పరిశుద్ధ జనులగు కార్యము."[5]

***బార్బరా థాంప్సన్, ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వమందు రెండవ సలహాదారిణి.***

## లేఖనముల నుండి

1 కొరింథీయులకు 11:11; సిద్ధాంతము మరియు నిబంధనలు 25:3; 121:36–46

## *మన చరిత్ర నుండి*

నావూ దేవాలయ నిర్మాణ సమయములో, సహోదరీల సమూహమొకటి నిర్మాణ ప్రయత్నాలకు సహకరించడానికి ఏర్పాటు చేయబడాలని కోరారు. ఈ క్రొత్త సమూహానికి ఎలైజా ఆర్. స్నో నియమాలను ఏర్పరిచారు. వాటిని ఆమె ప్రవక్త జోసెఫ్‌కు చూపినప్పుడు, ఆయన ఇలా స్పందించారు: "వారి అర్పణ ప్రభువుచేత అంగీకరింపబడినది, మరియు ఆయన వారి కొరకు మేలైనదానిని కలిగియున్నారని సహోదరీలకు తెలియజేయుము. . . . యాజకత్వము క్రింద మరియు యాజకత్వ విధానము ప్రకారము నేను స్త్రీలను ఏర్పాటు చేస్తాను."[6] కొంతకాలము తర్వాత, క్రొత్తగా ఏర్పాటు చేయబడిన ఉపశమన సమాజముతో ప్రవక్త ఇలా చెప్పారు: "దేవుని నామములో నేనిప్పుడు తాళపుచెవిని మీకిచ్చుచున్నాను, ఈ సమాజము ఆనందించును, మరియు ఈ సమయము నుండి గ్రహింపు మరియు జ్ఞానము ప్రవహించును."[7] సహోదరీలు పరిశుద్ధత యొక్క ఉన్నత స్థానమునకు ఎదగాలని మరియు త్వరలోనే దేవాలయంలో నిర్వహించబోవు యాజకత్వ విధుల కొరకు సిద్ధపడాలని ఆశించబడ్డారు.

**వివరణలు**

1. Spencer W. Kimball, “Relief Society—Its Promise and Potential,” *Ensign*, Mar. 1976, 4.
2. Joseph Smith, quoted in Sarah Granger Kimball, “Auto-biography,” *Woman’s Exponent*, Sept. 1, 1883, 51.
3. Eliza R. Snow, “Female Relief Society,” *Deseret News*, Apr. 22, 1868, 81.
4. Dallin H. Oaks, “The Relief Society and the Church,” *Ensign*, May 1992, 36.
5. జూలీ బి. బెక్, “ఉపశమన సమాజము: ఒక పరిశుద్ధ కార్యము,” లియహోనా, నవ. 2009, 111.
6. Joseph Smith, quoted in Kimball, “Auto-biography,” 51.
7. *సంఘాధ్యక్షుల బోధనలు: జోసెఫ్ స్మిత్* (2007), 451.

***నేనేమి చేయగలను?***

1. ఉపశమన సమాజపు పరిశుద్ధ కార్యము యొక్క దీవెనలను ఆనందించునట్లు నేను దర్శించు సహోదరీలకు నేనెలా సహాయపడగలను?
2. స్వంత బయల్పాటును పొందుటకు నా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ నెల నేనేమి చేస్తాను?

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org చూడుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *Visiting Teaching Message, March 2011*. Telugu. 09763 421